తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి  వికారాబాద్
సోమవారం
25 మార్చి 2024
పేజీలు : 08






## విదేశాలకు పంపిస్తానని
# టోకరా..

### రూ.2.71కోట్లు మోసం.. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు



మొయినాబాద్, మార్చి 24,(జనం సాక్షి):

హైదరాబాద్ నగరానికి చెందిన యువతిని విదేశాలకు పంపిస్తానని చెప్పి రూ.2.71కోట్లు అకౌంట్ల నుంచి లూటీ చేసిన సైబర్ నేరగాడిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే.. నగర పరిధిలోని మధినగూడకు చెందిన యువతికి మ్యాట్రిమోనిలో శ్రీ బాల వంశీకృష్ణ వ్యక్తి పరిచయమయ్యాడు. తాను గ్లెన్మార్క్ కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేస్తున్నానని నమ్మబలికాడు. యువతిని అమెరికా తీసుకెళ్తానని నమ్మబలికాడు. అయితే, యూఎస్ పార్ట్‌నర్ వీసా కోసం సిబిల్ స్కోర్ 850 ఉండాలని చెప్పాడు. సిబిల్ స్కోర్ తక్కువగా ఉందని అమెరికా వెళ్లేందుకు సిబిల్ స్కోర్ పెంచి.. కంపెని నుంచి రుణాలు ఇప్పిస్తానని నమ్మించాడు. ఆమెకు సంబంధించిన బ్యాంకు ఖాతాల వివరాలు అన్నీ తెలుసుకున్నాడు. విడతల వారీగా రూ.2.71కోట్లు కాజేశాడు. అయితే, తాను మోసపోయాయని భావించిన బాధితురాలు ఈ నెల 16న పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టి.. నిందితుడు వంశీకృష్ణను అరెస్టు చేశారు. అతడి నుంచి ఆరు పాస్‌బుక్‌లు, పది డెబిట్‌కార్డులు, మూడు సెల్‌ఫోన్లు, నాలుగు సిమ్‌కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.



## విశ్వకర్మ వృత్తి దారులను అన్ని విధాల ఆదుకోవాలి: కౌలే జగన్నాథం

### టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ కలిసి వినతిపత్రం అందజేత

ఎల్బీనగర్, మార్చి24, (జనంసాక్షి) :

విశ్వకర్మ వృత్తి దారులను అన్ని విధాలఆదుకోవాలని అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కౌలే జగన్నాథం అన్నారు. ఆదివారం నాడు కౌలే జగన్నాథం ఆధ్వర్యంలో టిపిసిసి చైర్మన్ మధుయాస్కి గౌడ్‌కి విశ్వకర్మ వృత్తి దారులైన కమ్మరి, వడ్రంగి, కంచరీ, శిల్పి, స్వర్ణకారులైన వృత్తుల వారి యొక్క సమస్యలపై వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన 13 విశ్వకర్మ డిమాండ్స్ గురించి ప్రస్తావించడం జరిగింది. ఒకటి విశ్వకర్మ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలి నియమించి ప్రతి సంవత్సరం 1000 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపు చేసి ఖర్చు చేయాలని తెలిపారు. 55 సంవత్సరాలు నిండిన వృత్తి కళాకారులకు పెన్షన్ 5000 రూపాయలు ఇవ్వాలి ప్రమాదవశాత్తు చనిపోయిన ఆత్మహత్యలు చేసుకున్న వారి కుటుంబాలకు మిగితా 2లో

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని కలిసిన నేతలు

మొయినాబాద్, మార్చి 24,(జనం సాక్షి):

చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి, తిరిగి అదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు పార్టీ టికెట్ ఇవ్వడంతో ఆయనను పలువురు నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ విజయానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. తోలకట్టా మాజీ సర్పంచ్ కె. శ్రీనివాస్, మాజీ వార్డ్ సభ్యులు రమేష్, అన్వర్, మల్లేష్, వెంకటేష్ చారి, ఎం మల్లయ్య, వెంకటయ్య తదితరులు రంజిత్రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని నాయకులకు విజ్ఞప్తి చేశారు. తాను ఏ పార్టీలో ఉన్నా ప్రజా సేవకే అధిక ప్రాధాన్యతనిస్తానని తెలిపారు.



## ఈత సరదా... విషాదం..

### అహ్మద్‌గూడ చెరువులో ఈతకు వెళ్ళి విద్యార్థి మృతి



కీసర, మర్చి 24 (జనంసాక్షి) :

సరదాగా ఈతకు వెళ్ళిన విద్యార్థి మృతి చెందిన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ వెంకటయ్య, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... బండ్లగూడలోని అహ్మద్ గూడ చెందిన మంద ఎల్లయ్య, మిగితా 2లో

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము

కొడంగల్ మార్చి 24(జనం సాక్షి) :



కొడంగల్ పట్టణ కేంద్రంలో ఆదివారం రోజు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు కొడంగల్ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము ముస్లిం నాయకులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ ప్రేమ, శాంతి, దానగుణానికి నిదర్శనమని రంజాన్ పండుగను కొడంగల్ నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా జరుపుకోవడం ఇక్కడి ప్రజల ఐకమత్యానికి ప్రతీక అన్నారు. దామును శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఆషిఫ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

### శ్రీహరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో

# ఘనంగా విజయచాముండి (చండి) హోమం

### దేవాలయము 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు



**ఎల్బీనగర్, మార్చి 24 (జనం సాక్షి) :**
ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలో డిఫెన్స్ కాలనీ నందు శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఐదవ రోజు విజయచాముండి (చండి) హోమముఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, జి.హెచ్.ఎం.సి మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఆలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఆలయ చైర్మన్ వంగ చంద్రారెడ్డి పాల్గొన్నారు. శ్రీ జగద్గురువులు శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతి మహాసంస్థాన పరిపాలిత వారి అనుగ్రహంతో, బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామశరన్ శర్మ గురుజీ (టివి.5) హిందూధర్మం జ్యోతిష్యులు, చాముండేశ్వరి గురుదత్తపీఠం వ్యవస్థాపకులు, మైసూర్ దత్తపీఠం ఆస్థాన విద్వాంసులు ఆచార్యబ్రహ్మత్వంలో, శ్రీ రమణ గురుస్వామి రాజ్దేశ్ పాండ్ పర్యవేక్షణలో పూజాకార్యక్రమాలు జరుగును. శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి వారి దేవలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి దేవాలయ ధర్మకర్తల సమక్షంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతాఉన్నవి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి గడ్డం మంగారెడ్డి, ఆలయ డైరెక్టర్లు సద్ది సందీప్ రెడ్డి, లంకల రమేష్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, విజ్జేశ్వర్ రెడ్డి, అంజయ్య గుప్తా, హరీష్ రెడ్డి, నిర్మలేష్ గుప్తా, హరి కృష్ణ గుప్తా, మణిపాల్ రెడ్డి, మల్లికార్జున్ గుప్తా, సూర్య ప్రకాష్ గుప్తా, కేశవరెడ్డి, బిక్షపతి గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఈత సరదా... విషాదం..

భార్య, ఇద్దరు కుమారులతో కలిసి నివాసముంటున్నాడు. యాదాద్రి జిల్లా, వీరారెడ్డిపల్లి గ్రామం నుంచి ఉపాధి కోసం వలస వచ్చి స్థానికంగా సెంట్రింగ్ పనులు చేసుకుంటూ, జీవనం సాగిస్తున్నాడు. చిన్నకుమారుడు నరేష్(12) రాంపల్లిలోని శాంతినికేతన్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. సరదాగా ఈతకు వెళ్దామని ముగ్గురు విద్యార్థులు కలిసి అహ్మద్ గూడలోని కొత్త చెరువు వద్దకు వెళ్ళారు. నరేష్ కు ఈత రాకపోవడంతో చెరువులోకి దిగగానే ప్రమాదవశాత్తు మునిగిపోయాడు. ఎంత సేపటికి బయటకు రాకపోవడంతో మిగిలిన విద్యార్థులు భయపడి పారిపోయారు. విషయాన్ని స్థానికులు పోలీసులకు చెప్పగా... వెంటనే స్పందించిన పోలీసులు నరేష్ కోసం గజ ఈతగాళ్ళతో గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం కావడంతో మృతదేహం కనిపించకపోవడంతో డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బందితో ముమ్మర గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## చర్లపల్లి డివిజన్ శక్తి కేంద్రాల (బూత్) అధ్యక్షుల సమావేశం



**కాప్రా, మార్చి 24 (జనంసాక్షి) :**
మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపే ధ్యేయంగా చర్లపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు నాదం అధ్యక్షతన శక్తి కేంద్రాల (బూత్) అధ్యక్షుల సమావేశం ఆదివారం కుషాయిగూడ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ ఇన్చార్జి చల్లా ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా పనిచేసే మల్కాజ్గిరి పార్లమెంటు లో బిజెపి జెండా ఎగురవేయాలని అన్నారు, శక్తి కేంద్రాల (బూత్) కమిటీ సభ్యులు ప్రతి ఓటర్ ను రెండు నుంచి మూడుసార్లు ఓటరును ప్రత్యక్షంగా కలిసి మాట్లాడి ఓటును అభ్యర్థించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆనంద్ గౌడ్, ఆర్ వెంకుల్, సహదేవ గౌడ్, బ్రాహ్మచారి, గణేష్ గౌడ్, పవన్ కుమార్, జనార్దన్, నందు, రాంచందర్, వెంకటేష్ యాదవ్, అనిల్, శ్రీకాంత్, పరుశురాం, వీరేష్, వెంకటేష్, హరి నాయక్, బ్రహ్మచారి, జ్యోతి రెడ్డి, చంద్రకళ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్యం కోసమే జ్ఞానమాల నిర్వహణ



**అల్వాల్, మార్చి 24 (జనంసాక్షి) :**
ప్రజా చైతన్యం కోసమే జ్ఞానమాలనిర్వహణను చేపడుతున్నామని సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు స్పష్టం చేశారు. ఆదివారం లోతుకుంట అంబేద్కర్ విగ్రహం వద్ద 55వ జ్ఞానమాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు లోపే నేటి ప్రభుత్వాలు ప్రజాస్వామ్యా హక్కులను హరించి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశాన్ని స్వాతంత్రం కన్నా ముందు బ్రిటిష్ వారు అంతకుముందు సుల్తానులు వారి సొంత రాజ్యాంగంతో రాచరిక పరిపాలన చేశారని గుర్తు చేశారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రజలందరికీ సమన్యాయం జరగాలని రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించాలని కానీ అవి నేడు పాలకుల హరించి వేసి పేదలను హక్కులకు దూరం చేస్తున్నారని తిరిగి రాచరిక వ్యవస్థ మత రాజకీయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారని చెప్పారు. దేశంలోని మేధావులు అందరూ ప్రజా చైతన్యం తీసుకువచ్చి ప్రజాస్వామ్యాన్ని భగ్నం చేసే కుట్రలను తిప్పి కొట్టాలని ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ స్వాతంత్రం కోసం పోరాడాలని కోరారు . జ్ఞానమాల కార్యక్రమంలో కమిటీ సభ్యులు అనంత రాజ్,పోతురాజు శ్రీనివాస్, చార్లెస్, సోను,మహేష్, నరసింహ, బి ఎస్ రవీంద్రనాథ్, ఆనంద్ కుమార్, పిఎస్ మహేష్, పాల్గొన్నారు.

## షటిల్ పోటీలో గెలుపొందిన వారికి

# బహుమతులు ప్రధానం సంతోష్ రెడ్డి



**అల్వాల్, మార్చి 24 (జనంసాక్షి) :**
మచ్చ బొల్లారం డివిజన్ అరవింద్ ఎంక్లేవ్ లో గెట్ ఫిట్ షటిల్ కోర్టు యజమాని నాగేంద్ర టోర్నమెంట్ గెలుపొందిన అఖిల్ శ్రీనివాస్ లకు అరవింద్ ఎంక్లేవ్ కాలనీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న జీవన విధానంలో ప్రతి ఒక్కరికి కూడా శారీరక శ్రమ అవసరం అది ఈ షటిల్ ఆడడం ద్వారా ఆరోగ్యవంతులు అవుతామని ఆరోగ్యంగా ఉండడానికి షటిల్ ఎంతో దోహదం చేస్తుందని అన్నారు.

## వివేకవర్ధిని పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**మొయినాబాద్, మార్చి 24,(జనం సాక్షి):**
రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ గ్రామంలోని వివేకవర్ధిని పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు దీనికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ సంతోష యాది రెడ్డి శ్రీమతి బిందు రెడ్డి మరియు సత్యనారాయణ విచ్చేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో వచ్చినటువంటి విద్యార్థులు తల్లిదండ్రులను ఎంతగానో ఆనందపరిచారు ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సంతోష యాది రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు సాంస్కృతిక శిక్షణ లో కూడా పాఠశాల ఎంతగానో సహకరిస్తుందని పేర్కొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన

# లింగారెడ్డి గూడ గ్రామ బిఆర్ఎస్ నాయకులు



**మొయినాబాద్, మార్చి 24,(జనం సాక్షి):**
శాబాద్ మండలం లింగారెడ్డి గూడా గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఉపసర్పంచ్ గట్టుపల్లి ఎల్లేష్ మరియు సునిగంటి రమేష్, మరియు పలువురు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ పామెన భీమ్ భరత్ మరియు దామర్లపల్లి మాజీ సర్పంచ్ బార్ల యాదయ్య, చేవెళ్ళ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి, శాబద్ సర్పంచ్ తమ్మాలి రవీందర్ ఆధ్వర్యంలో ఆ గ్రామం నుండి 40 మంది తన అనుచరులను సాధనంగా ఆహ్వానిస్తూ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కర్రే బాల్రాజ్, గట్టుపల్లి జంయ్య కర్రె రవి శనిగంటి మల్లేష్ గోల్కొండ మల్లేష్ కర్ర శివకుమార్ పర్వది యాదయ్య గట్టుపల్లి లక్ష్మయ్య కర్రె కృష్ణ గుంటుపల్లి శ్రీకాంత్ గట్టుపల్లి శ్రీను కర్రె మహేందర్ పి నరేందర్ , సంజీవ గట్టుపల్లి దినేష్ కర్రి నర్సింలు కర్రె విజయ్ గట్టుపల్లి కుమార్ సురేష్ కర్రి వెంకటేష్ గట్టుపల్లి సిద్దేశ్వర్ పర్వేద సుభానయ్య తదితరులు పార్టీ లో చేరారు.

## విశ్వకర్మ వృత్తి దారులను అన్ని విధాల ఆదుకోవాలి: కౌలే జగన్నాథం

ఎక్స్గ్రేషియా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, విశ్వకర్మ చేతి వృత్తిదారులకు ఆధునిక యంత్రాల వినియోగంలో శిక్షణ ఉపాధి కల్పన మార్కెట్ సౌకర్యం ప్రైవేట్ కార్పొరేటర్ రంగాల్లో ఉద్యోగ వ్యాపార అవకాశాలు కల్పించాలని సూచించారు. బ్యాంకు షూరిటీ లేకుండా కనీసం 25 లక్షల వరకు వ్యక్తిగత రుణం ఇప్పించాలని, విశ్వకర్మ సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని విశ్వకర్మలకు సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో అసెంబ్లీలో చర్చ జరపాలని విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి పాల్గొనాలని అన్నారు. విశ్వకర్మ జయంతి సెప్టెంబరు 17న సెలవు దినంగా ప్రకటించాలని, విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రతిభ కనబరిచిన విశ్వకర్మ చేతి వృత్తిదారులకు గౌరవ పురస్కారాలు అందజేయాలని కోరారు. అన్ని జిల్లా కేంద్రంలో విశ్వకర్మ భవన నిర్మాణానికై రెండు ఎకరాల స్థలం 30 కోట్ల రూపాయలు ఇవ్వాలని,రాష్ట్ర రాజధానితో కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో 200 కోట్ల రూపాయల కేటాయించి అన్ని వసతులతో కూడిన విశ్వకర్మ భవనమును రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించాలని అన్నారు. విశ్వకర్మ కార్పొరేషన్ చైర్మన్ పదవి డైరెక్టర్ మా కులస్తులను నియమించగలరని నామినేటెడ్ పోస్టులు ఇప్పించ గలరని ఇప్పించగలరని వినతి పత్రం లో వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల జనాభా కలిగి ఉన్న సామాజిక వర్గం విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ అనాదిగా గ్రామీణ ప్రాంతాల్లో కుల చేతివృత్తుల జీవనాధారంగా రైతులు గృహస్తులు మహిళలు మొత్తంగా సమాజానికి కావాల్సిన పనిముట్లను గృహ నిర్మాణం వంటింటి సామాగ్రి బంగారు ఆభరణాల తయారీ దేవుడి విగ్రహాలు దేవాలయాలు తయారు నిర్మాణం పనులు చేస్తూ స్వయం ఉపాధిని పొందుతూ కమ్మరి వడ్రంగి వడ్ల కంచరి కంసాలి, శిల్పి వంటి పేర్లతో పిలవబడుతున్నమని అన్నారు. దేశ స్వాతంత్రానికి ముందు నుండి నేటి వరకు అధికారం లో ఉన్న ప్రభుత్వాలు మా విశ్వకర్మ విశ్వబ్రాహ్మణుల సంక్షేమం అభివృద్ధి కోసం ఎటువంటి ప్రత్యేక పథకాలను అమలు చేయలేద న్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే మా వృత్తులకు తోడ్పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తారని ఆశించామని, గత 9 సంవత్సరాల కాలంలో గత పాలకుల విశ్వకర్మ విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేయడంలో పూర్తిగా విఫలమయ్యాయ ని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు జరగటం శుభ పరిణామం శుభాభివందనాలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని కౌలే జగన్నాథం తెలియజేశారు

# ఇరు రాష్ట్రాల ప్రజల జీవితాల్లో హోలీ కొత్త వెలుగులు తేవాలి

**టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** హోలీ పండగ భారతదేశ ప్రజలకు, ఇరు రాష్ట్ర తెలుగు ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆకాంక్షించారు. యూనియన్ నాయకులకు, ఆనంద భాయ్ గ్రూపు సభ్యులకు, టీజేఆర్ గ్రూపు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో రకాల రంగులతో చిన్న పెద్ద తేడాలేకుండా ప్రజలు ఎంతో ఆనందంగా జరు పుకునే హోలీ పండుగ సంద ర్భంగా ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు తెస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ప్రజ లంతా రసాయనాలతో తయారు చేసే రంగులు వాడకుండా సహజ సిద్ధమైన రంగులు వాడి హోలీ పండుగను జరుపుకోవాలని సూచించా రు. ప్రస్తుత పరిస్థితుల్లో అంతర్జాలం విస్తరించ డంతో ఇప్పటితరం వ్యవస్థ పండగల ప్రాము ఖ్యాన్ని విస్మరిస్తూ రాబోయే తరాలవారికి పండగల గొప్పతనాన్ని వివరించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

భారతదేశ సంస్కృతిని ప్రపంచ దేశాలు ఎంతో గౌరవిస్తున్నాయనీ, కొత్త పోకడలకు అలవాటు పడిన భారతీయులు మన సంస్కృతి సాంప్రదాయాలను మరుగున పడేసే దిశగా సాగుతున్నారని అన్నారు. ఇది వచ్చేతరాలకు శు భ సూచికం కాదని అన్నారు.

# సక్సెస్‌గా స్కై 249 అన్నదానం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో 249వ అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఎప్పటిలాగే హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో వాహనంలో ప్రయాణిస్తూ ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై సంజీవ కుమార్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ నిరాశ్రయులు ఎక్కువవుతున్నారని తెలిపారు. వేసవిలో ఎంతోమంది ఆకలితో ఆలమటిస్తూ రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌ల మీద జీవనం సాగిస్తున్నట్టు చెప్పారు. ఈ అభాగ్యులందరికీ ఆశ్రయం కల్పించి ఆహారం వైద్యం అందించి స్వయం ఉపాధి కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పావని.ఓ, సభ్యులు కీర్తి, కుషికోమల్, మానస, హరీష్ కుమార్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.





# ఏకకాలంలో 4 ప్రభుత్వ ఉద్యోగాలు

**కొండ లలితా కుమార్ యాదవ్‌కు ఘనంగా సన్మానం**



**దౌల్తాబాద్, మర్చి 24 (జనంసాక్షి):** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రభుత్వ ఉద్యోగ ఫలితాలలో ఒకేసారి నాలుగు ఉద్యోగాలు సాధించిన కొండ లలిత కుమారి యాదవ్ ను ఆదివారం రోజు దౌల్తాబాద్ మండలం గోకాప్రసాద్ గ్రామంలో కొడంగల్ తాలూకా జాతీయ బీసీ సంక్షేమ సంఘం మరియు కొడంగల్ తాలూకా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 1.జూనియర్ లెక్చరర్ రసాయన శాస్త్రం 2.PGT భౌతిక శాస్త్రం 3.TGT జీవశాస్త్రం 4.TGT జనరల్ సైన్స్.. ఈ సందర్భంగా కొడంగల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి మాట్లాడుతూ.. కష్టపడి చదివితే ఫలితం తప్పకుండా ఉంటుందని దీనికి నిదర్శనం మారుమూల గ్రామమైన గోకప్రసాద్ గ్రామనికి చెందిన లలితా కుమార్ యాదవ్ ఆదర్శమని అన్నారు . కష్టపడితే తప్పకుండా ఫలితం ఉంటుందని లలితా కుమార్ యాదవ్ ని ఆదర్శంగా తీసుకొని మన ప్రాంత నిరుద్యోగులు యువతి యువకులు ఉద్యోగాలు సాధించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ తాలూకా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మన్నే బస్వరజ యాదవ్, కొడంగల్ తాలూకా అఖిలభారత యాదవ సంఘం కార్యదర్శి దిడ్డి వెంకటేష్ పటేల్, మాజీ సర్పంచ్ కొండ వేణుగోపాల్ యాదవ్, మద్దూరు మండల యాదవ సంఘం అధ్యక్షులు మల్లేష్ యాదవ్, కొడంగల్ తాలూకా యాదవ్ యువజన సంఘం అధ్యక్షులు రఘు యాదవ్, కొడంగల్ తాలూకా యాదవ్ సంగం సీనియర్ నాయకులు పల్లెర్ల గోవర్ధన్ యాదవ్, గోపాల్ యాదవ్, కొండా ప్రశాంత్ యాదవ్, సుమిత్ర గొల్ల రవి, దౌల్తాబాద్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు సతీష్ ముదిరాజ్ , పలువురు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## వైభవంగా ఆమోదగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి మహా కుంభాభిషేకం, శ్రీ పుష్పయాగం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** అపోలో ఆసుపత్రిలో కొలువై వున్న ఆనందవల్లి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు జరుగుచున్న తృతీయపుష్కరోత్సవం, 36వ వార్షికోత్సవ మహెూత్సవం సందర్భంగా చివరి రోజు శ్రీనివాసునికి మహా కుంభప్రోక్షణ, పూర్ణాహుతి, శ్రీ పుష్పయాగం జరిగింది. పద్మభూషణ్, భాగవత అపర అవతారం సమతామూర్తి స్ఫూర్తి ప్రధాత శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణరామానుజ చిన్న జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ శ్రీనివాసునికి మహా కుంభప్రోక్షణ, పూర్ణాహుతి, శ్రీ పుష్పయాగం అత్యంతవైభవంగా జరిగింది. శాస్త్రోక్తంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని పద్మవిభూషణ్, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి దంపతులు తిలకించిఆనందంతో తన్మయం చెందారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగాఅపోలో హాస్పిటల్స్ గ్రూప్ వైస్ చైర్ పర్సన్ ప్రీతారెడ్డి, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌పర్సన్ శోభన కామినేని, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సునీతారెడ్డి అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి, వారికుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులుపాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన భట్టాచార్యులు, శ్రీమాన్ సముద్రాల శ్రీనివాసచార్యుల వారి పరివారంఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు, నిర్వాహకులు దాదాపుగా 4000 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ చైర్మన్‌కు ఘనంగా సన్మానం



**కొడంగల్, మార్చి24 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ చైర్మన్‌గా వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి నియమితులైన సందర్భంగా కొడంగల్ మండలం టేకుల్ కోడ్ గ్రామానికి చెందిన పలువరు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్య కర్తలు గురునాథ్ రెడ్డి నివాసంలో ఆదివారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా,పువ్వుల మాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో న్యాయవాది వెంకటయ్య, మాజీ. సర్పంచ్ లక్ష్మన్నాయక్, దుబ్బా భీంరెడ్డి, ఆకుల మల్లికార్జున్, దువచెర్ల శేఖర్,చింతకింది రాజు, పెండ అంజిలప్ప,బుర్రి కిష్టప్ప, రాంచందర్,కంతీ చెంద్రప్ప, చింతకింది నర్సిములు,మాల రాములు,నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం

**కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్ కుమార్**



**కొడంగల్, మార్చి23 (జనంసాక్షి) :** కొడంగల్ తాహాసిల్దార్ కార్యాలయంలో బూతులు లెవెల్ అధికారులకు (బి.అల్.ఒ) ఎన్నికల కోడ్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40శాతం అంగవైకల్యం గల ఓటర్లు ఫారం 12 (డి) ద్వారా ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. 40శాతం అంగవైకల్యం కలిగిన ఓటింగ్ కు అవకాశం ఉన్నందువలన ఓటర్ లిస్ట్ ఫారం 12(డి) దరఖాస్తులు బిఎల్ఓ లకు ఇవ్వడం జరిగింది. సంబంధిత ఓటర్ల ఇంటికి వెళ్లి బిఎల్ఒ లు దరఖాస్తు ఫారాలను అందజేయుటకు ఆదేశించారు. ఏప్రిల్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండాబోయే యువతి యువకులందరూ నూతన ఓటుకై పారం -6 ద్వారా నూతన ఓటుకై దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేయుటకు చివరి తేదీ ఏప్రిల్ 18,2024 అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ విజయకుమార్,డిప్యూటీ తాహాసిల్దార్ సురేష్ కుమార్, సర్వే యర్ మురళి, రెవెన్యూ సిబ్బంది బిఎల్ఒలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

### వికారాబాద్ బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి




**వికారాబాద్ రూరల్ మార్చ్ 24( జనం సాక్షి) :** చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు భారీ మెజార్టీతో గెలిపించుకొని తీరుస్తామని వికారాబాద్ బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు వికారాబాద్ పరిగి తాండూర్ చేవెళ్ల మహేశ్వరం శేరిలింగంపల్లి రాజేందర్ నగర్ వంటి ప్రాంతాల్లో బి ఆర్ఎస్ కు మంచి పట్టు ఉందని నాయకులు పార్టీ మారినంత మాత్రాన పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని వారి శ్రమతోని భారీ మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం లో బి ఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసి కైవసం చేసుకుంటామని ఆయన అన్నారు ప్రతి కార్యకర్త వీర సైనికుని వలె పనిచేసి కాసాని జ్ఞానేశ్వర్ ను పార్లమెంటుకు పంపిస్తామని ఆయన అన్నారు వికారాబాద్ నియోజకవర్గంలో డాక్టర్ మెతుకు ఆనంద్ నాయకత్వంలో పార్టీ బలంగా ఉందని ఆయన అన్నారు ఎట్టి పరిస్థితుల్లో చేవెళ్ల గడ్డపై బి ఆర్ ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.

# టిడిపిలో చిచ్చురేపుతున్న పొత్తులు

### పలుచోట్ల టిక్కెట దక్కని వారి తిరుగుబాటు ఒంటరి పోటీకి సైతం సై అంటున్న పలువురు నేతలను బుజ్జగిస్తున్నా కొలిక్కిరాని పంచాయితీ

ఎపిలో పొత్తులు టిడిపిలో చిచ్చు రేపుతున్నాయి. తమ సీట్లను కోల్పోయిన ప్రాంతాల్లోని నేతలంతా అధిష్టానంపై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. టిడిపి,జనసేన, బిజెపిల పొత్తు కారణంగా పలుచోట్ల టిడిపి సీట్లు కోల్పోయింది. దీంతో ఆయా నియోజకవర్గాల్లో టిడిపి నేతలు తిరుగుబాటుకు సైతం వెనకాడడం లేదు. పొత్తుల్లో భాగంగా టీడీపీ144 సీట్లలో జనసేన 21 సీట్లలో బీజేపీ 10 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అప్పటి వరకు అక్కడ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న నేతలకు సీటుపోటు తప్పలేదు. మరికొందరికి ప్రజాబలం లేనట్టు సర్వేల్లో వచ్చిందని పార్టీ అధినాయకత్వం వేరే నేతకు సీటు ఇచ్చింది. సీటు తమకే వస్తుందని ఆశలు పెట్టుకున్న వారు ఇప్పుడు ఉగ్రరూపం చూపిస్తు న్నారు. మొన్నటి వరకు ఈ పరిస్థితి వైసీపీలో కనిపించేది... అక్కడ కాకా చల్లారింది. కేసులు ఎదురొడ్డి అధికా పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గకుండా కష్టపడి పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేస్తే పోటీకి అన్ని సర్దుకున్న టైంలో వేరే వ్యక్తి వచ్చి టికెట్ కొట్టేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు నేతలు. ఇది నమ్మద్రోహమని ఆరోపిస్తున్నారు. సైలెంట్‌గా ఉండిపోతే వీక్ అయిపోతామని గ్రహించి ఆందోళనకు పూనుకుంటు న్నారు. ఇలా అసంతృప్తితో రగిలిపోతున్న నియోజకవర్గాల్లో మొదటిది పిఠాపురం నియోజకవర్గం. ఇక్కడ పొత్తుల్లో భాగంగా ఇక్కడ నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేస్తున్నారు. ఇప్పటి వరకు సీటు తనకే వస్తుందని టీడీపీ నేత ఎస్‌వీఎస్ఎన్ వర్మ పనిచేశారు. గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉంటూ పార్టీని బలోపేతం చేశారు. మారిన రాజకీయ సమీకరణాలతో ఆ స్థానం పవన్ పోటీ చేస్తున్నారు. పిఠాపురంలో పవన్ పోటీ చేస్తారని మొదటి నుంచి ప్రచారం నడుస్తోంది. మొదట్లో పవన్ పోటీ చేస్తే తాను దగ్గరుండి గెలిపిస్తానంటూ చెప్పుకొచ్చిన వర్మ చివర్లో ప్లేట్ ఫిరాయించారు. తనకే సీటు ఇవ్వాలని తనకి కాకుండా ఎవరు పోటీ చేసినా ఊరుకునేది లేదన్నారు. ఇండిపెండెంట్‌గానైనా పోటీ చేస్తానంటూ ప్రకటించారు. ప్రతినబూనారు. ఈ మధ్య లోకల్ ప్లేవర్‌ని కూడా తీసుకొచ్చారు వర్మ. లోకల్‌గా ఉన్న వ్యక్తే ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తారని స్థానికుడికే టికెట్ ఇవ్వాలంటూ తన అనుచరులతో ప్లెక్సీలు పెట్టించాడు. ఎన్ని రకాలుగా ఒత్తిళ్లు పెంచినా పిఠాపురం టికెట్ జనసేనకు ఇచ్చేశారు చంద్రబాబు. దీంతో వర్మ, ఆయన అనుచరుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. టీడీపీ ప్లెక్సీలు తగుల బెట్టారు. భవిష్యత్ కార్యచరణపై వర్మ తన అనుచరులతో సమావేశం కానున్నారు. స్వతంత్రంగా పోటీ చేయడమా లేకుంటే వేరే ఆలోచన చేయడమా అనేది తేల్చనున్నారు. 2014లో కూడా ఆయనకు టీడీపీ టికెట్ ఇవ్వలేదు. అప్పుడు కూడా పీవీ విశ్వం అనే నేతలు టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేసిన వర్మ 47వేల పైచిలుకు ఓట్ల తేడాతో విజయం సాధించారు. తర్వాత టీడీపీలో చేరిపోయారు. 2019లో వర్మ టీడీప టికెట్‌పై పోటీ చేసి ఓడిపోయారు. అక్కడ జనసేన తరపున పోటీ చేసిన శేషకుమారి ఓట్లు చీల్చడంతో వర్మకు ఓటమి తప్పలేదు. మరో టీడీపీ లీడర్ జవహర్ కూడా ఆగ్రహం మీద ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు టికెట్‌పై జవహర్ ఆశలు పెట్టుకున్నారు. అయితే సర్వేలో ఆయనకు వ్యతిరేకంగా ప్రజలు ఉన్నారన్న కారణంతో అక్కడ టికెట్‌ను ముప్పిడి వెంకటేశ్వరరావుకు కేటాయించారు. దీంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తాను కృషి చేశానని తనకే టికెట్ కేటాయించాలని పట్టుబడుతున్నారు. తనకు టికెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్‌గా బరిలో ఉంటానంటూ చెబుతున్నారు. అలాగే పెనమలూరు టికెట్ రగడ టీడీపీకి తలనొప్పిగా మారింది. ఇక్కడ టీడీపీ చేసిన సర్వేల్లో మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌తోపాటు దేవినేని ఉమామహేశ్వరరావు పేరు ప్రస్తావనకు వచ్చింది. దీంతో బోడే ప్రసాద్ వర్గీయులు స్థానికత కార్డును బయటకు తీశారు. పెనమలూరులో స్థానికేతరులు వద్దంటూ నినాదాలు చేస్తున్నారు. బోడే ప్రసాద్ కూడా ఈ నిర్ణయంపై ఫైర్ అవుతున్నారు. తాను ఐదేళ్లుగా ప్రజల్లో తిరుగుతూ పార్టీ బలోపేతానికి కష్టపడ్డానని చెబుతున్నారు. నిత్యం ప్రజల్లోనే ఉన్నానని చెప్పుకొచ్చారు. అలాంటి తనకు టికెట్ ఇవ్వకుండా వేరే ఆలోచన చేయొద్దని అధినాయకత్వానికి హెచ్చరించారు. ఇప్పటికీ చంద్రబాబుపై తనకు నమ్మకం ఉందని తనకే టికెట్ ఇస్తారని ధీమా వ్యక్తం చేస్తూనే హెచ్చరిక కూడా చేశారు. అయితే టిక్కెట్ దక్కని వారికి ప్రభుత్వం ఉర్వడ్డాక అవకాశాలు ఉంటాయని చంద్రబాబు సర్దిచెప్పే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.

## 95వ వారం జ్ఞానమాల కార్యక్రమం



**కాప్రా, మార్చి 24 (జనంసాక్షి) :** జమ్మిగడ్డ బి.జె.ఆర్ కాలనీలో జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో ఆదివారం 95 వ వారం జ్ఞానమాల కార్యక్రమం సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి జె ఆర్ కాలనీ అధ్యక్షుడు, బిఆర్ఎస్ నాయకుడు ఎస్ ఏ రహీం హాజరై నివాళులర్పించారు. అదేవిధంగా సమాచార హక్కు సమితి జిల్లా కన్వీనర్ గా నియమితులైన గగన్ కుమార్ ను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్ఞానమాల టీం సభ్యులు నర్సింహ్మా చారి, నరేందర్ రావు, రవి నాయక్, దయానంద్, మెకానిక్ కొండల్, నాగేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి జిటా పాఠశాల గ్రాడ్యుయేషన్ డే



**మొయినాబాద్, మార్చి 24 (జనంసాక్షి) :** ఎస్టి.జిటా పాఠశాలలో ఆదివారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.మేము కార్యక్రమంలో విద్యార్థులను మరియు తల్లిదండ్రులను పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.



## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మెతుకు ఆనంద్

**వికారాబాద్‌రూరల్, మార్చ్ 24 (జనంసాక్షి) :** వికారాబాద్ నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాలకు హాజరైన వికారాబాద్ జిల్లా, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనంత్ రెడ్డి వికారాబాద్ పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి శేఖర్ రెడ్డి కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ , జడ్పిటిసి మధుకర్ మర్పల్లి బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి సీనియర్ నాయకులు ఏం రమేష్ బి రమేష్ , మోమిన్ పేట్ పార్టీ అధ్యక్షులు డబ్బాని వెంకన్న , మైపాల్ తదితరులు పాల్గొన్నారు

## ఏసీపీ కాశిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కౌలే జగన్నాథం



**ఎల్బీనగర్, మార్చి 24 (జనం సాక్షి) :** నూతనంగా బాధ్యతలు చేపట్టిన వనస్థలిపురం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) కాశిరెడ్డిని ఆదివారం నాడు వనస్థలిపురం లోని ఏసీపీ కార్యాలయంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం ఆధ్వర్యంలో డిసిసి స్పోక్స్ పర్సన్, బొంగు వెంకటేష్ గౌడ్, కాసోజు శ్రీనివాస చారి, కే అభిషేక్ ల తో కలిసి ఏసిపి కాశిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## సీఎంను కలిసిన పలువురు నాయకులు

**కొడంగల్ రూరల్ ( జనం సాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కోడంగల్ నియోజకవర్గం పెద్ద నందిగామ గ్రామం గ్రామ పార్టీ అధ్యక్షులు కే బీమాప్ప, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చంద్రప్ప, మాజీ సర్పంచ్ మదరప్ప, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్, బుచ్చిరెడ్డి, రఫీ రహీం తదితరులు. సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు.

## మానవత్వానికి మరో పేరు శివానంద సింగ్ ఠాగూర్

### వడ్డీ బాధితుడికి చేయూత.. ఐదువేల ఆర్థిక సహాయం

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పారా మెడికల్ కళాశాల కరస్పాండెంట్ శివానంద్ సింగ్ ఠాకూర్



**తాండూరు మార్చి 24(జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా ఎంతో సంచలంగా మారిన వడ్డీ డబ్బులు ఇవ్వలేదని వడ్డీ వ్యాపారి క్రూరత్వానికి బలైన ఆటో డ్రైవర్ బాలయ్యను జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పారా మెడికల్ కళాశాల కరస్పాండెంట్ శివానంద్ సింగ్ ఠాకూర్ పరామర్శించి చేయూతనందించారు.ఈ సందర్భంగా బాధితుడు బాలయ్యకు అన్ని విధాలుగా ఎల్లప్పుడూ బాసటగా ఉంటామని ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని శివానంద్ సింగ్ ఠాకూర్ మనోధైర్యం కల్పించారు.దీంతో పలువురు అబినందనలు తెలిపారు. మానవత్వానికి మరోపేరు శివానంద్ సింగ్ ఠాకూర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, బాలయ్య యజమాని రాజు తదితరులు పాల్గొన్నారు.